యోగాతో సంపూర్ణ ఆరోగ్యం


పీలేరు : యోగాసనాలు చేస్తున్న విద్యార్థులు


మదనపల్లె సిటీ: యోగాసనాలు చేస్తున్న ఆదిత్య కాలేజీ విద్యార్థులు


కలికిరి : జేఎన్టీయూలో యోగాసాధన చేస్తున్న ఉద్యోగులు

పీలేరు : యోగా సాధన చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని యోగా మాస్టర్, షీ సంస్థ అధ్యక్షురాలు పి.వి.ఎస్. లక్ష్మి అన్నారు. బుధవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక షీ దివ్యయోగా విద్యాలయంలో యోగాసనాలు, అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగాతో మెదడుకు, ఆత్మకు ఉత్సాహం, ఉల్లాసం కల్గించడం తోపాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. వివిధ ఆరోగ్య సమస్యలు అదుపులో ఉంచుతుందని తెలిపారు. గుండె ఆరోగ్యాన్ని పెంచి సానుకూల ఆలోచనలకు దారి చూపే సాధనమే యోగా పేర్కొన్నారు. అనంతరం యోగా శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో చిన్మయమిషన్ స్వామి కృష్ణానంద, మాజీ ఎంపీపీ మహిత, వైస్ ఎంపీపీ ఎన్.వి. చలపతి, డాక్టర్ మహతాలక్ష్మి, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ శేషగిరిబాబు, డాక్టర్ ఉదయ్‌కిరణ్, వివిధ విద్యా సంస్థల అధినేతలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యోగా దినోత్సవ వేడుకలు

మదనపల్లె సిటీ : మదనపల్లె పట్టణంలో బుధవారం యోగా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు యోగసనాలు చేశారు. నిత్యం ఒత్తిడితో ఉన్నప్పుడు యోగా చేయడం ఎంతో ఉపయోకరంగా ఉంటుందన్నారు. విద్యార్థి దశ నుంచి యోగా నేర్చుకోవాలన్నారు. స్థానిక టు డిపో కార్యాలయంలో బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం జరిగింది. డిపో సెమినార్ హాలులో సిబ్బందితో యోగసనాలు చేయించారు. కార్యక్రమంలో ఈశ్వరీయ విద్యాలయ ఇన్‌చార్జ్ పద్మావతి, డిఎం ఆర్‌సి నిరంజన్, సైకాలజిస్టు సుధాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక చిత్తూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజీలో యోగా దినోత్సవం పురస్కరించుకుని యోగా ట్రైనర్ చంద్రశేఖర విద్యార్థులకు యోగా ఆసనాలు గురించి అవగాహన కల్పించారు. స్థానిక అమ్మచెరువుమిట్టవద్దనున్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ జిల్లా కోఆర్డినేటర్ రమణారెడ్డి, యోగా మాస్టర్ ఫర్మాన్ అలీ యోగాసనాలు వేయించారు.


వాల్మీకిపురం : యోగా చేస్తున్న విద్యార్థులు


కలకడ ఎంపీడీఓ కార్యాలయంలో..

కేవీపల్లెలో..

కేవీపల్లె : మండలంలోని గ్యారంపల్లె ఏపీ గురుకుల జూనియర్ కళాశాలలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిన్నీస్ బుక్ రికార్డు విజేత, యోగా మాస్టర్ మల్లికార్జున విద్యార్థులతో యోగాసనాలు, సూర్యనమస్కారాలు, యోగా ముద్రలు, ప్రాణాయామం చేపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా సాధన చేయడం ద్వారా ఏకాగ్రత, సత్ప్రవర్తన, సత్‌సాంగత్యం, ఆత్మవిశ్వాసం, చక్కటి శారీరక, మానసిక ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ చెన్నకేశవులు, వైస్ ప్రిన్సిపాల్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

కలికిరిలో..

కలికిరి : ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించి జేఎన్టీయూ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-2, ప్రభుత్వాసుపత్రిలోని ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్వీ సత్యనారాయణ యోగా ప్రాముఖ్యతను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ సుభాష్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేరట్ సరిత, ప్రొఫెసర్ ఎంసీ రాజు, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.అలాగే కలికిరి సమీపం పాళెం వద్ద నున్న సీఆర్పీఎఫ్ బెటాలియన్ ఆవరణలో ఘనంగా యోగాదినోత్సవం నిర్వహించారు. కమాండెంట్ నీజర్ కుమార్ పాండే, సెకెండ్ ఇన్ కమాండెంట్ కేసీ నిర్మల్ ఆధ్వర్యంలో బెటాలియన్ అధికారులు, జవాన్‌లు యోగా సాధన చేశారు.

ఆరోగ్య సంరక్షణకు యోగా

వాల్మీకిపురం : ప్రతి ఒక్కరూ యోగాపై అవగాహన పెంచుకొని, సాధన ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంఈవో వెంకటరత్నం అన్నారు. బుధవారం స్థానిక పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాభాస్యం ద్వారా మంచి ఆరోగ్యం అలవడుతుందని, కొన్ని రకాల వ్యాధులను కూడా జయించవచ్చునన్నారు. పని ఒత్తిడిని కూడా అధిగమించవచ్చన్నారు. అలాగే స్థానిక జడ్పీ బాలికోన్నత పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించి, విద్యార్థులతో ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు శోభారాణి, సుధారాణి, వసుంధర, పుష్పలత, వేదవాణి, ఉమా, అమరనాథ రెడ్డి, ఉషారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ..

రామసముద్రం : అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా రామసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు యోగపై శిక్షణ ఇచ్చారు. ప్రిన్సిపాల్ మురళీధర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించారు. ఓంశాంతి ప్రతినిధులు యోగాసనాలు , ద్యానం చేయువిధానం, వాటి వలన ఉపయోగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారి ,ప్రతినిధులు , అధ్యాపకులు నాగరాజు, భవాని, రవీంద్ర, శివప్రసాద్, చిరంజీవి, దశరథరామిరెడ్డి, దీప్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

కలకడ : యోగాతో ఆరోగ్యం, ఆనందం సాధ్యమని ఎంపీపీ శ్రీదేవి, వైద్యాధికారులు డాక్టర్ మల్లికార్జున, కిషోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో, కలకడ, ఎర్రకోటపల్లె పీహెచ్‌సీ పరిధిలో యోగా వలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్, ఎంపీడీఓ, ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక నష్టం వెసులుబాటుకే వైఎస్సార్ పశుబీమా

తంబళ్లపల్లె : మండలంలోని పాడి రైతులు, జీవాల కాపర్లకు ఆర్థిక నష్టం వెసులుబాటు కల్పించేందుకే ప్రభుత్వం వైఎస్సార్ పశు బీమా పథకాన్ని అమలు పరుస్తోందని జిల్లా పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ గుణశేఖర్‌పిళ్లై అన్నారు. బుధవారం గోపిదిన్నె పంచాయతీ ఉప్పలూరువారిపల్లెలో వైఎస్సార్ పశుబీమా పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, జీవాల కాపరులు తప్పకుండా బీమా పాలసీ పొందాలన్నారు. పాడి ఆవుకు మూడు సంవత్సరాలకుగాను రూ.400లు, గొర్రెకు రూ.75 బీమా ప్రీమియం చెల్లించాలన్నారు. ప్రమాదవశాత్తూ మృత్యువాతపడితే బీమా వర్తిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లాకు పశునష్ట పరిహారం రూ.2.05 కోట్లు మంజూరైందని, త్వరలో లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, మదనపల్లె డిప్యూటీ డైరెక్టర్ కోటేశ్వర్‌రావు, స్థానిక ఏడీ సుమిత్ర, డాక్టర్ సుజనశ్రీ, లైవ్‌స్టాక్ అధికారి కిరణ్, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ గుణశేఖర్‌పిళ్లై

వైఎస్సార్ పశుబీమాను సద్వినియోగం చేసుకోండి

వాల్మీకిపురం : వైఎస్సార్ పశుబీమాను సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ నీరజ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీమా చేయించిన పశువులు మృత్యువాత పడితే రైతు నష్టపోకుండా పరిహారం అందించడం జరుగుతుందన్నారు. ఆవు, గేదె, కోడి, ఎద్దు, గొర్రె, మేక, పంది దున్నలకు బీమా చేయించవచ్చునన్నారు. రైతులు, లబ్ధిదారులు సంబంధిత రైతు భరోసా కేంద్రాల్లోగానీ, పశువైద్యశాలలో సంప్రదించి బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గిరిజనుల భూములకు హద్దులు ఏర్పాటు

కేవీపల్లె : మండలంలోని మంచాలమంద సమీపంలో గిరిజనుల భూములకు రెవెన్యూ అధికారులు హద్దులు ఏర్పాటు చేశారు. 1983లో గ్రామానికి చెందిన గిరిజన యానాది కుటుంబాలకు చెందిన సిద్ధయ్య, వెంకటయ్య, పాపయ్యల జీవనోపాధికి సర్వే నెంబరు 1516/1, 1516/2, 1517లో 10.5 ఎకరాలు ప్రభుత్వ భూమి పట్టాలు ఇచ్చారు. అయితే గిరిజనులు ఆ భూములలో పంట సాగు చేసుకోకుండా అగ్రవర్ణస్తులు అడ్డు తగులుతున్నారని ఇటీవల తహసీల్దార్ నరసింహులుకు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ ఆదేశాల మేరకు బుధవారం వీఆర్వో దీన ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గడ్డం శ్రీనివాసులు, జానం గంగిరెడ్డి, ఆదినారాయణ, సిద్దు, నారాయణమ్మ, లోకేష్, సుబ్రమణ్యం, గోవిందు తదితరులు పాల్గొన్నారు.


గిరిజనుల భూములకు హద్దులు చూపుతున్న రెవెన్యూ అధికారులు

ఆర్థిక అక్షరాస్యతపై క్విజ్ పోటీలు


విద్యార్థినికి ప్రశంసా పత్రం అందజేస్తున్న దృశ్యం

పెద్దతిప్పసముద్రం : ఆర్థిక అక్షరాస్యతపై బుధవారం స్థానిక తెలుగు జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులకు క్విజ్ పోటీ పరీక్షలు నిర్వహించారు. ఆర్‌బీఐ వారి ఆధ్వర్యంలో జరిగిన పోటీలకు మండలంలోని 8, 9 తరగతులు చదువుతున్న ప్రతి పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులలో బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల పట్ల ఉన్న అవగాహనను పరీక్షించేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించామని స్థానిక ఎస్‌బీఐ మేనేజర్ నగేష్ పేర్కొన్నారు. ఎంఈఓ నారాయణ, ఎంఈఓ-2 గౌస్‌పీర్, ఇన్‌చార్జి హెచ్‌ఎం కమల్‌హాసన్‌ల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు. ప్రతిభ చాటిన రంగసముద్రం హైస్కూల్‌కు చెందిన రజితకు రూ.5 వేలు, కస్తూర్బా పాఠశాల విద్యార్థిని సాయితేజకు రూ.4వేలు, కమ్మచెరువు హైస్కూల్‌కు చెందిన మనోజ్ఞ అనే విద్యార్థికి రూ.3 వేల నగదు బహుమతి ప్రకటించారు.

ఆయిల్ సీడ్స్ స్థలంలో సమగ్ర సర్వే


తహసీల్దార్ ధనుంజయులు

పీలేరు : పీలేరు పట్టణం తిరుపతి రోడ్డు మార్గంలో ఆయిల్‌సీడ్స్ ఫ్యాక్టరీ స్థలంలో సమగ్ర సర్వే నిర్వహించాం. అక్కడ అక్రమ నిర్మాణాలు జరగలేదని తహసీల్దార్ ధనుంజయులు అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత కొంత కాలంగా ఆయిల్ సీడ్స్ స్థలం ఆక్రమణకు గురైందంటూ కొన్ని పత్రికల్లో కథనాలు, కొన్ని సంఘాలు ఆరోపించారన్నారు. దీనిపై తాము సమగ్ర సర్వే చేశామన్నారు. జగనన్న కాలనీకి సంబంధించి లే అవుట్ పరిధిలోనే తొమ్మిది మంది ఇళ్ల నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. నిర్మాణాలు చేపట్టిన వారికి గత తహసీల్దార్ పొసిషన్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఆయిల్ సీడ్స్ ఫ్యాక్టరీకి సంబంధించి మొత్తం 63.52 ఎకరాల స్థలం ఉందని తెలిపారు. ఇందులో 17.4 ఎకరాలు జగనన్న లేఅవుట్‌కు కేటాయించి 723 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినట్లు చెప్పారు. 65 సెంట్లు సివిల్ సప్లెస్ గోడౌన్‌కు, 66 సెంట్లు ఏపీ టూరిజంకు, 10 సెంట్లు సబ్ ట్రెజరీ కార్యాలయానికి, 4.45 ఎకరాలు ప్రభుత్వ ఐటీఐకి, లయన్స్‌క్లబ్, హాస్పిటల్‌కు 54 సెంట్లు, బీసీ బాలికల గురుకుల పాఠశాలకు 7.88 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. మొత్తం వివిధ రకాల ప్రభుత్వ అవసరాలకు 32.85 ఎకరాలు కేటాయించడం జరిగిందని, మిగిలిన స్థలం ఆయిల్ సీడ్స్ ఫ్యాక్టరీకే చెందిన ఉందని, ఎక్కడా ఆక్రమణలు జరగలేదని వివరించారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన కేంద్ర బృందం


ఆరోగ్య సిబ్బందితో సమీక్షిస్తున్న కేంద్ర బృందం సభ్యురాలు

పెద్దమండ్యం : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ నాణ్యత ప్రమాణాల పరిశీలన బృందం సభ్యులు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అలాగే రికార్డులను తనిఖీ చేశారు. పిహెచ్‌సీలో ఉన్న డాక్టర్‌లు, సిబ్బంది విధుల పనితీరుపై ఆరా తీశారు. జాతీయ నాణ్యత ప్రమాణాల మేరకు ఆసుత్రిలో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఇంజక్షన్స్, హైజినిక్ కండీషన్స్, మంచినీటి సౌకర్యం, ఆసుపత్రి భవనం, అందుబాటులో ఉన్న మందులు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అలాగే 108 సేవలు, 108లో రోగులకు ఉన్న సౌకర్యాలను తనిఖీ చేశారు. ఆరోగ్య ఉపకేంద్రం ఎంఎల్‌హెచ్‌పిలు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్‌లతో విధుల నిర్వహణపై సమీక్షించారు. జాతీయ నాణ్యత ప్రమాణాలపై రెండు రోజుల పాటు నిర్వహించే తనిఖీ నివేదికను కేంద్ర మంత్రిత్వశాఖకు నివేదిక అందజేస్తామని బృందం సభ్యులు డాక్టర్ ఉద్దపాన్‌దత్త, ఆరోక్యమేరి లు తెలిపారు.కార్యక్రమంలో డాక్టర్‌లు ఇమ్మాన్యుల్, రవివర్మ, సిహెచ్‌వో క్రిష్ణయ్య, సూపర్‌వైజర్‌లు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

పీలేరు : ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ ధనుంజయులు అన్నారు. మండలంలోని యర్రగుంట్లపల్లె పంచాయతీ సర్వే నెంబరు 573లో సుమారు 30 ఎకరాలు వాగు పోరంబోకు స్థలం ఉందని తెలిపారు. ఈ స్థలంలో రెండు రోజులుగా కొందరు జేసీబీలతో చదును చేసి స్థలం ఆక్రమణకు పాల్పడ్డారని చెప్పారు. దీంతో తమ సిబ్బంది ఆక్రమదారులను ఖాళీ చేపించి సంబంధిత స్థలంలో ఇది వాగు పొరంబోకు ఈ స్థలంలో ఎవరూ ప్రవేశించరాదని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు యోగ, ముని కౌశిక్, వీఏవో మదార్‌సాబ్ పాల్గొన్నారు.


హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఉమ్మడి జిల్లా జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు

వాల్మీకిపురం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెడుతున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులతో అభివృద్ధి పనులపై చర్చించారు. అనంతరం మండలంలోని చింతపర్తికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు లక్ష్మీనారాయణ రెడ్డి తల్లి కోటపల్లి సరోజమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని, మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఫోన్ ద్వారా బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి, జెడ్పీటీసీ నిర్మల, నాయకులు నీళ్ల భాస్కర్, కేశవ రెడ్డి, కిరణ్ కుమార్, రాయుడు, ఆనంద, సురేష్ కుమార్ రెడ్డి, చంద్ర, రవి, మోహన్ రెడ్డి, రమణారెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.


జెడ్పీ చైర్మన్ శ్రీనివాసులును సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

రేషన్ బియ్యం ఇవ్వడంలేదని ఫిర్యాదు


తహసీల్దార్ ఖాజాబీకి ఫిర్యాదు చేస్తున్న మహిళలు

గుర్రంకొండ : పట్టణంలో మూడునెలలుగా రేషన్‌బియ్యం ఇవ్వడం లేదంటూ మహిళలు, గ్రామస్తులు తహసీల్దార్ ఖాజాబీకి ఫిర్యాదు చేశారు. బుధవారం పట్టణంలోని మహబూబ్ నగర్, బజారు వీధికి చెందిన మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొన్నారు. మూడు నెలలుగా ఎండీయూ ఆపరేటర్లు రేషన్‌బియ్యం ఇవ్వడం లేదంటూ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎండీయూ ఆపరేటర్లు, చౌకదుకాణ డీలర్లుపట్టణంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రేషన్‌షాపు డీలర్లుతమకు రేషన్‌బియ్యం సక్రమంగా ఇవ్వడం లేదని ఎండీయూ ఆపరేటర్లు, కాదు ఎండీయూ ఆపరేటర్లే సక్రమంగా మీకు రేషన్ బియ్యం ఇవ్వడం లేదని చౌకదుకాణ డీలర్లు సాకులు చెప్పుకొంటున్నారన్నారు. చౌకదుకాణాల డీలర్లపై కూడా విచారణ చేసి పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని డీటీని ఆదేశించారు.

క్లుప్తంగా

రేపు వాహనాల వేలం

ములకలచెరువు : అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాలకు శుక్రవారం వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్ఈబీ సీఐ మల్లిక బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ కథనం మేరకు... ఉన్నతాధికారుల ఆదేశాలతో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు స్థానిక ఎస్ఈబీ కార్యాలయం వద్ద ఈ వేలం పాట నిర్వహిస్తామని, ఆసక్తిగల వారు రూ. 1000 టోకెన్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని సీఐ కోరారు.

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం

ములకలచెరువు : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని మెనూ ప్రకారం పిల్లలకు అందించాలని ఎంఈఓ వెంకటరమణ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఆయన స్థానిక జెడ్పీ హైస్కూల్‌ను ఎంఈఓ -2 శంకరయ్యతో కలిసి తనిఖీ చేశారు. పిల్లల హాజరుపట్టికను పరిశీలించారు.

తాగునీటి సరఫరాకు రూ. 4.19 కోట్లు నిధులు


ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ టి. రెడ్డెప్ప

పీలేరురూరల్ : పీలేరు నియోజకవర్గంలో 2020 జనవరి నుంచి మే నెల వరకు ట్యాంకర్లతో తాగునీరు సరఫరా చేసిన వారికి రూ. 4.19 కోట్లు నిధులు మంజూరైనట్లు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ టి. రెడ్డెప్ప తెలిపారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పీలేరు మండలానికి రూ. 22.62 లక్షలు, కేవీపల్లెకు రూ. 29.29 లక్షలు, కలకడకు రూ. 1.08 కోట్లు, వాల్మీకిపురంకు రూ. 57.25 లక్షలు, కలికిరికి రూ. 87.61 లక్షలు, గుర్రంకొండకు రూ. 1.21 కోట్లు మంజూరైనట్లు డీఈ తెలిపారు. మిగిలిన పాత బకాయిలు త్వరలో చెల్లిస్తామని చెప్పారు.

తంబళ్లపల్లె తహసీల్దార్‌గా శ్రీనివాసులు



తంబళ్లపల్లె : మండల తహసీల్దార్‌గా శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన మదనపల్లె తహసీల్దార్‌గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేసిన కళావతి పెనుమూరుకు బదిలీపై వెళ్లారు. ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అన్ని రకాల సర్టిఫికెట్లు సకాలంలో పంపిణీ చేసేందుకు కృషి చేస్తామన్నారు.

చంద్రబాబు మేనిఫెస్టో ఓ బూటకం

పీలేరురూరల్ : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన 2024 ఎన్నికల మేనిఫెస్టో అంతా ఓ బూటకమని ఏపీఆర్టీసీ రాష్ట్ర డైరెక్టర్ రాజారెడ్డి అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎలాగైనా వచ్చే ఎన్నికల్లో అధికారం దక్కించుకోవాలని అమలుకు సాధ్యంకాని హామీలు ఇస్తున్నారని ఆరోపించారు. తన హయాంలో ఆర్టీసీ అభివృద్ధి గురించి పట్టించుకోని చంద్రబాబు తాను అధికారంలోకి వస్తే మహిళలకు జిల్లా అంతటా ఉచిత ప్రయాణం అని హామీ ఇవ్వడం ఆర్టీసీని సమాధి చేయాలనే దురుద్దేశమేనని పేర్కొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించండి

కేవీపల్లె : ఏపీ మోడల్ స్కూల్స్‌లో పని చేస్తున్న టీచర్ల సమస్యలు పరిష్కరించాలని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ బి. సురేష్‌కు ఏపీ మోడల్ స్కూల్ టీచర్స్‌ఫెడరేషన్ (ఏపీఎంఎస్‌టీఎఫ్) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. బుధవారం విజయవాడలో కలసి కమీషనర్‌ను కలసి తమ సమస్యలు విన్నవించారు. ఈ సందర్భంగా ఏపీఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ 164 మోడల్ స్కూల్స్‌లో సుమారు 3 వేల మంది ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. దశాబ్ద కాలంగా సర్వీస్ రూల్స్, కారుణ్య నియామకాలు, హెల్త్ కార్డ్స్ లేకపోవడంతో ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, ఏపీఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలాజీ, హేమలత, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి


సిబ్బందికి సూచనలు ఇస్తున్న డీసీహెచ్ఎస్ డేవిడ్ సుకుమార్

వాల్మీకిపురం : ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా డీసీహెచ్ఎస్ డేవిడ్ సుకుమార్ అన్నారు. బుధవారం స్థానిక ప్రభుత్వాసుపత్రిని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో కాన్పులశాతం పెంచాలని, ప్రభుత్వాసుపత్రికి వచ్చే వారిని రెఫర్ చేయకుండా మెరుగైన వైద్యం అందించాలన్నారు. అనంతరం వార్డులను పరిశీలించి, వైద్యంపై రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ ఫైరోజాబేగం, హర్షిత రెడ్డి, లేఖ్యశ్రీ, జాహ్నవి, సిబ్బంది పాల్గొన్నారు.

కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

మదనపల్లె : ఏపీలోని కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజ్ చేసి సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తుమ్మల రాధాకృష్ణ, సాంబశివ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని ఎస్టీయూ టీవీ.రెడ్డిభవన్‌లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒరిస్సా ఉద్యోగుల పోరాట స్ఫూర్తితో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజ్ కోసం పోరాటం సాగించాలన్నారు. జూన్ 2, 2024 నాటికి ఐదేళ్ల సర్వీస్ పూర్తిచేసిన కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఏఐటీయూసీ స్వాగతిస్తోందన్నారు. మిగిలిన వారిని కూడా రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు పీఎల్.నరసింహులు, వ్యవసాయకార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణప్ప, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ జిల్లా కోకన్వీనర్ సరోజమ్మ, ఏఐటీయూసీ దేవ, సలీం, బాషా, వేణుగోపాల్‌రెడ్డి, తిరుమల, నాగరాజు, వరప్రసాద్, గోపాల్, ఇంద్రాణి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

డ్రాపౌట్స్ లేకుండా చర్యలు

నిమ్మనపల్లె : ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపౌట్స్ లేకుండా చర్యలు తీసుకుంటామని, పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పనకు కృషి చేస్తానని ఎంఈఓ నారాయణ అన్నారు. బుధవారం స్థానిక ఎమ్మార్సీ భవనంలో నిమ్మనపల్లె ఎంఈఓ-2గా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో నాడు-నేడు పథకం ద్వారా మెరుగైన సౌకర్యాలు సమకూరాయని, నిశిష్టాతులైన ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ పిల్లలన ప్రభుత్వ పాఠశాల్లో చేర్పాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు శ్రీనివాసులురెడ్డి, భాస్కర్‌రెడ్డి, జయరామిరెడ్డి, శ్రీనివాసులు, ఇబ్రహీం, ఎమ్మార్సీ సిబ్బంది నరసింహులు, సౌజన్య, సుధాకర్, పద్మనాభం, మంజుల తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు ఉచిత గుండె పరీక్షలు

మదనపల్లె సిటీ: స్థానిక నీరుగట్టువారిపల్లెలో బుధవారం లయన్స్ క్లబ్ అభయ, వివేకానంద ఆశయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నారాయణ హృదయాలయ వైద్యులు చేనేత కార్మికులక ఉచితంగా గుండె పరీక్షలు నిర్వహించారు. సుమారు 150 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వివేకానంద ఫౌండేషన్ ఫౌండర్ భానుప్రకాష్, సురేష్, సునీత, సుచిత్ర, కీర్తన,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంగజాతర

రామసముద్రం: రామసముద్రం మండలం కాప్పల్లె పంచాయతీ నల్లచిన్నేపల్లెలో బుధవారం ఘనంగా గంగజాతర నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు గ్రామస్తులు , ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. తిప్పారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు. ప్రతి గ్రామంలోను ప్రజలు మనశాంతిగా ఆయురారోగ్యాలతో జీవించేందుకు దైవభక్తిని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యేకు గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు శాలువకప్పి ఘనంగా సన్మానించారు.

ఆర్‌బీకేల ద్వారా మెరుగైన సేవలు

తంబళ్లపల్లె: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్‌బీకేల ద్వారా రైతులకు సకాలంలో మెరుగైన సేవలు అందించాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రనాయక్ ఆదేశించారు. బుధవారం కుక్కరాజుపల్లె ఆర్‌బీకేను తనిఖీ చేశారు. వేరుశనగ విత్తనకాయలు,ఎరువుల పంపిణీపై ఏవో రమణ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆర్‌బికె సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి రైతులసమస్యలను పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. విధి నిర్వహణలో ఎవరూ నిర్లక్ష్యం చేయరాదన్నారు. వీఎస్ఏ మల్లికార్జున, బాషా ఉన్నారు.

ప్రతి గడపకు వెళ్లి సమస్యలు పరిష్కరించండి

కురబలకోట: గ్రామ వలంటీర్లు, గృహ సారధులు, కన్వీనర్లు ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలు విని సాధ్యమైనంత వరకు వెంటనే పరిష్కారానికి చొరవ చూపాలని ఎంపీపీ బి.దస్తగిరి కోరారు. బుధవారం అంగళ్లలో సర్పంచ్ పోరెడ్డి విశ్వారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఎన్నో పథకాలు అమలు చేస్తున్నాడన్నారు. ఇవన్నీ అర్హులకు అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో సమస్యలను కూడా అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు.